పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం బొబ్బనపల్లి గ్రామంలో సుమారు రూ.8 కోట్లతో చేసిన పలు అభివృద్ధి పనులను గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ముందుగా రూ.2.46 కోట్ల నిధులతో తిల్లపూడి- బొబ్బనపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.23.94 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.10లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను, రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.6కోట్లతో మత్స్యపురి నుంచి వీరవాసరం మెయిన్ రోడ్డు వరకు నిర్మించిన ఆర్ అండ్ బి సీసీ, బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని, ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గత ఐదేళ్లుగా భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు హయంలో భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఆయన హయంలోనే భీమవరం మండలానికి భారీ మంచినీటి పథకం మంజూరు అయితే ఆనాడు అంజిబాబు మంచినీటి పథకం పేరుతో రైతుల నుంచి భూములను సేకరించి సొంతంగా ఆయన పేరునే రిజిస్ట్రేషన్ చేయించుకుని రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమ అభివృద్ధికి నిరంతరం బాటలు వేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజవర్గంలో తనకు ప్రజలు పూర్తిగా అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, సర్పంచ్ గూడూరి ఓంకార్, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గూడూరి ధనలక్ష్మి, గోడి షణ్ముఖరావు, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, గెడ్డం భారతి ,నేతల జ్ఞాన సుందరరాజు, నూకల కనకారావు, గెడ్డం భాస్కరరావు, పోలిశెట్టి సత్యనారాయణ, చవాకుల సత్యనారాయణ మూర్తి,,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా చెన్నమల్లేశుని గ్రామోత్సవం



ఉండిలో చెన్నమల్లేశ్వరస్వామి గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఉండి: మహాశివరాత్రి సందర్భంగా ఉండి రాజులపేటలో వేంచేసియున్న పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండిలోని ప్రధాన రహదారుల్లో నంది వాహనంలో భజన, కోలాటం, మ్యూజికల్ బ్యాండ్‌తో ఉత్సవమూర్తులను ఊరేగించారు.ఈ సందర్భంగా సుప్రభాత సేవ, స్వామి వారికి అభిషేకాలు, కుంకుమార్చన, సత్య హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

విద్యార్థులు అధిక ఉత్తీర్ణత సాధించాలి



హైస్కూల్లో విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: విద్యార్థులు దాతలు, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అధిక ఉత్తీర్ణ సాధించాలని దాతలు గొట్టుముక్కల మురళీకృష్ణంరాజు, శివరాజు అన్నారు. భీమవరం మండలంలోని చినఅమిరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం దాతలు గొట్టుముక్కల మురళీకృష్ణంరాజు, శివరాజు పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూప దుస్తువులు, జగనన్న గోరు ముద్ద ద్వారా పౌష్టికాహారం, నాణ్యమైన విద్యా భోధన, మౌలిక వసతుల కల్పన తదితర ఎన్నో అవకాశాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. అనురాధ, కార్యదర్శి సీహెచ్ ప్రసాదరావు, పీకేడీ రాజ్యలక్ష్మి, పి. సునీత, వీవీ అన్నపూర్ణ, ఎస్ రామా జ్యోతి, జె శకుంతల తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతికతను అలవర్చుకోవాలి



ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

భీమవరం: వైద్య రంగంలో ఫార్మాసిస్టుల సేవలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పరిశోధన, ఉత్పత్తి, వినియోగంలో ఫార్మాసిస్టుల కీలక పాత్ర పోషించనున్నారని డాక్టర్ పీఆర్‌కే వర్మ అన్నారు. భీమవరం పట్టణంలోని శ్రీవిష్ణు ఫార్మసీ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీవీరాజు ఫౌండేషన్ చైర్మన్ కేవీ విష్ణురాజు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు నూతన సాంకేతికతను అలవర్చుకోవాలన్నారు. మనదేశంలో సాంకేతిక నైపుణ్యానికి కొదవలేదని, ఫార్మాసిస్టులు నూతన ఆవిష్కరణల ద్వారా దేశ జాతీయ ఉత్పత్తి పెంపుదలకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్స్, జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ నటరాజ్, కళాశాల జాయింట్ సెక్రటరీ సాయిసుమంత్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భీమవరంలో ఉచిత వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారంరాధాకృష్ణ నేత్రాలయ, ఒమిక్స్ ల్యాబ్ సహకారంతో డీఎన్నార్ కళాశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో హైదరాబాద్ స్టార్ ఆస్పత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి.శశికాంత్ వైద్య పరీక్షలు, భీమవరంలోని ఒమిక్స్‌ల్యాబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పి మధుబాబు బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ రాజు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె పల్లారావు, పి సీతారామరాజు, జాయింట్ సెక్రటరి అడపా బాబ్జి, సభ్యులు కొప్పర్తి శ్రీనివాస్, బొక్కా శ్రీనివాస్, డి మావుళ్ళు, ఆర్ వెంకట్రావు, పిఆర్ఒలు శ్రీహరిరాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి వెండి ఆభరణాలు



భీమేశ్వరస్వామి ఆలయంలో గణనాథుడికి వెండి ఆభరణాలు బహుకరించిన దృశ్యం

ఆకివీడు: స్థానిక మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న గణనాథుడికి రూ. 10 లక్షల విలువైన వెండి ఆభరణాల్ని బహుకరించారు. స్థానిక మాదివాడకు చెందిన వగ్వాల సుబ్బారావు కస్తూరి దంపతుల కుమారుడు వగ్వాల మల్లిఖార్జునరావు, ఉదయ లక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో వెండి వస్తువుల్ని తయారు చేయించారు. అమెరికాలో నివశిస్తున్న మల్లిఖార్జునరావు వినాయకుడిపై ఉన్న భక్తి భావంతో తయారు చేయించిన విగ్రహాల్ని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామికి అలంకరించారు. ఈ సందర్భంగా దాతల కుటుంబాన్ని వేద పండితులు వేద మంత్రలతో ఆశీర్వదించారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: ముఖ్యమంత్రి జగనన్న పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. గొల్లలకోడేరులో 10 వార్డులోని సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని చూసి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ చేకూరి నరేంద్రరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, గాదిరాజు బాబు, ఎంపీటీసీ కరోతి వెంకటలక్ష్మి, షేక్ పాపా సాహెబ్, కొత్తపల్లి స్వాతి, సోడదాసి సునీల్ గాంధీ, నరసింహారావు, నేతల సాల్మన్,నరేష్, దీపు, ఏం ఎం సి డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, పెన్మత్స వెంకటరాజు, జాలే సునీత, దెందుకూరి వెంకటరాజు, దుండి అశోక్ బాబు, గెడ్డం జోషి తదితరులు ఉన్నారు.



శృంగవృక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం

పాలకోడేరు: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం శృంగవృక్షం, సుందరయ్య కాలనీ, పెద్ద పేట, రైల్వే స్టేషన్ సమీప ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తు, మీ భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగనన్ననే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం సూరిబాబు, మండల పార్టీ కన్వీనర్ కటిక శ్రీదేవి, కటిక సాయి, ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, మాజీ సర్పంచ్ బుంగా రమణబాబు, గునుపూడి పాండురంగారావు, గునుపూడి శ్రీనివాస్, దుండి రవి, చాబత్తిన రవి, గెడ్డం జోషి, బొక్కా రాంబాబు, పాలా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ సోడ దాసి నరేష్, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, మల్లుల సూర్య కళ పంచాయతీ కార్యదర్శులు దొంగ సత్యనారాయణ, వీరమల్లు అశోక్, ఎస్ దిలీప్ నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

గుమ్ములూరు రైల్వే గేటు మూసివేత

ఆకివీడు: స్థానిక గుమ్ములూరు రైల్వే గేటు నెం. 99ను ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ మూసివేస్తున్నట్లు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎం. శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతులు దృష్ట్యా గేటు మూసివేత జరుగుతుందన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు చేపడతారని తెలిపారు. ప్రయాణీకులు, స్థానికులు, వాహనదారులు అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలన్నారు.

మహిళలు స్వయంశక్తితో రాణించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): మహిళలు స్వయంశక్తితో రాణించాలని రాష్ట్ర మహిళా కమీషను సభ్యురాలు బూసి వినీత తెలిపారు. గురువారం స్థానిక అల్లూరి సీతారామరాజు కల్యాణ మండపంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పి.డి బి.సుజాత రాణి అధ్యక్షతన జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూసి వినీత మాట్లాడుతూ ఆడపిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడయితే గౌరవించబడతారో అక్కడ సమాజం బాగుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటరు డా.యస్ కీర్తి కిరణ్, జిల్లా ఇమ్యునజేషన్ అధికారి డా.దేవ సుధా లక్ష్మి, దిశ పోలీస్ స్టేషను ఎస్ఐ సి.హెచ్. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

భీమవరం: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీ సత్యా దేవి తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక 3వ అదనపు జిల్లా కోర్ట్ హాల్ నందు భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి. అప్పల స్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. వెంకట రమణ, కార్యవర్గ సభ్యులు, న్యాయవాది గూడూరి ఉమాబాల, మహిళా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

కాళ్ల: రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, మాజీ టీడీడి బోర్డు మెంబర్ గోకరాజు రామరాజులు స్పష్టం చేశారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో ఉన్న అభ్యాస్ స్కూల్ నందు ఆర్ అండ్‌బి సహాయ నిధులతో సుమారు రూ.40 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి రాష్ట్రీయ రహదారి మరమ్మతుల పనులను గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలకు దీటైన సమాధానం చెబుతూ రహదారులన్నీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రజలకు సంక్షేమంతో అందించడంతో పాటు అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. దేశంలోనే ఆదర్శవంతంగా పరిపాలన అందిస్తూ పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ



పెద అమీరంలో రహదారి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పీవీఎల్, శ్రీనివాసరాజు, రామరాజు

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, పార్టీ సీనియర్ నాయకులు గాదిరాజు సుబ్బరాజు, పార్టీ నాయకులు మన్నే నాగరాజు, గుండు నాగేశ్వరరావు, పెనుమత్స రంగరాజు, పార్టీ నాయకులు,ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల్ని, పార్టీని ఇబ్బంది పెడుతున్న సర్పంచ్

ఆకివీడు: మండలంలోని గుమ్ములూరు గ్రామ సర్పంచ్ కోట అనంత లక్ష్మి, తన భర్త చిన్నా వైఎస్సార్ సీపీ మద్దతుతో సర్పంచ్ పదవి చేపట్టి, అధికారం చేతికి అందిన తర్వాత పార్టీని నాయకులపై తీవ్ర ఆరోపణలు సరికాదని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అన్యెం కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిక్కాల చిన్నా, ఉప సర్పంచ్ చొప్పల వెంకటేశ్‌లు విమర్శించారు. పార్టీకి రాజీనామా చేసిన సర్పంచ్ దంపతులు చేసిన విమర్శలపై గురువారం విలేకర్ల సమావేశంలో మండిపడ్డారు. గ్రామంలో ప్రజా అవసరాల్ని ప్రక్కన పెట్టి, ప్రజల్ని ఇబ్బందులకు గురిచేసే విధంగా సర్పంచ్ దంపతులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు మంచి నీరు అందిస్తున్న వాటర్ ప్లాంట్‌కు చెరువు నీరివ్వకపోవడంతో మూత పడిందన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాలసి వస్తుందన్నారు. గ్రామంలో గడప గడపకూ నిధులు రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారని, గత 58 నెలల్లో గ్రామంలో పీవీఎల్.నర్శింహరాజు ఆధ్వర్యంలో 1.93 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తే నర్శింహరాజు సహకరించడం లేదని పత్రికల్లో సర్పంచ్ దంపతులు ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. పీవీఎల్.నర్శింహరాజును విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు కూసంపూడి వెంకటేశ్వరరావు, ముత్తిరెడ్డి నాగరాజు, పొత్తూరి వాసు, చెక్కా రాంబాబు, పోలిశెట్టి ఉమామహేశ్వరరావు, అన్యెం శివ, దేవస్థానం చైర్మన్ వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యెం కృష్ణ, తదితరులు

పేదల సొంతింటి కల నెరవేర్చిన జగన్

భీమవరం అర్బన్: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో 112 మంది లబ్ధిదారులకు గురువారం ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పేదలకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షలకు పైగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. మనమంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు, ఉప సర్పంచ్ మద్దా పోలు రాజు, జడ్డు తాతాలు, జవ్వాది సత్యనారాయణ, వీఆర్వో పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: తుందుర్రులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహా రావు



వీరవాసరం: రాయకుదురులో ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇళ్ల పట్టాల పంపిణీ

వీరవాసరం: పేద ప్రజల అభ్యున్నతి కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని రాయకుదురు గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి తెలిపారు. రాయకుదురు గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు 93 మందికి ఇళ్ల పట్టాలు అందజేశామని, త్వరలోనే మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థల పట్టాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, మాజీ జెడ్పిటిసి పోలిశెట్టి సత్యనారాయణ ,గెడ్డం భాస్కరరావు, గూడూరి రాంబాబు, కడలి చక్రధర్, పంపన శ్రీనివాసు, కౌరు శ్రీనివాసు ,ముత్యాల జగన్ మోహన్ రావు , విప్పర్తి రాధాకృష్ణ, రావూరి దుర్గ భవాని ,షేక్ సత్తార్ సాహెబ్ గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు వందనం



వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: ప్రభుత్వ వారధులుగా వలంటీర్లు ప్రజలకు అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. భీమవరం పట్టణం 2వ వార్డులో గురువారం వలంటీర్లకు సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణం సేవలందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్స్‌ను నియమించి ప్రభుత్వపాలన ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. భీమవరం నియోజకవర్గంలో పభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రతి ఇంటికి ప్రభుత్వ పాలన పూర్తిగా అందే విధంగా చర్యలు తీసుకున్నారని నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి పట్టాలను అందజేశారన్నారు. వలంటీర్స్ అందజేస్తున్న సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వలంటీర్లను సత్కరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటి స్థలాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లి ప్రసాద్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, ముత్యాల రామరావు, తోట రాంబాబు,ముత్యాల అంజి, ఎండి ఆసీబ్, షేక్ అహ్మద్, వడ్డి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

ఉండి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి, జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ప్రభాకరరావు అన్నారు. గురువారం ఉండి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ నోడల్ అధికారి ఎం రవీంద్ర ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ అధికారులు ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ముందుకు రావాలన్నారు. దేశ పౌరులుగా ఓటు వేయడం మన కనీస ధర్మం అని దానిని నిర్లక్ష్యం చేయకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నోడల్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

భీమవరం: తణుకు ఈనెల 3వ తేదిన నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో భీమవరం పొట్టిశ్రీరాములు మునిసిపల్(పీఎస్ఎమ్) గరల్స్ హైస్కూల్ విద్యార్థులు వివిధ బహుమతులు గెల్చుకున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయిని జె సుధరాణి చెప్పారు. విజేతలను గురువారం స్కూల్లో అభినందించిన సందర్భంగా ఆమె వివరాలను వెల్లడించారు. పరుగు పందెం పోటీల్లో 7వ తరగతి విద్యార్థిని రామిశెట్టి కీర్తన 200 మీటర్లు, 60 మీటర్ల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే 8వ తరగతి విద్యార్థిని మోకా ప్రశాంతి 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానం, సాధించి ప్రశంసపత్రాలు, మెడల్స్ అందుకున్నారన్నారు. బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను అభినందించారు.

శైవక్షేత్రాలకు శివరాత్రి శోభ

భీమవరం (ప్రకాశం చౌక్): మహాశివరాత్రి పురస్కరించుకుని భీమవరం పంచారామ క్షేత్రం శ్రీ ఉమాసోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీగా భక్తులు తరాల నేపథ్యంలో ప్రత్యక్షలైనులు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు కనులను విందుగా ఉన్నాయి. విద్యుత్ వెలుగుల్లో పంచారామ క్షేత్రం మిరివిట్ల కలుపుతుంది .

శక్తీశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లు పూర్తి

భీమవరం అర్బన్: మండలంలోని యనమదుర్రు గ్రామంలో పార్వతి సమేత శక్తీశ్వరాలయంలో శివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు లేజర్ లైట్లు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కె. శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ పనసకర్ల మురళీకృష్ణలు పర్యవేక్షిస్తున్నారు.



యనమదుర్రులో శ్రీ శక్తీశ్వర ఆలయంలో లైజర్ లైట్లు ఏర్పాటు చేసిన దృశ్యం